క్లుప్తంగా

'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన గ్రామస్తులు

తంగళ్లపల్లి: డబ్బులు ఇవ్వనందునే తమకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని మండలంలోని జిల్లెల్ల గ్రామస్తులు ఆరోపించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో లక్ష్మీ నారాయణకు వారు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు డబ్బులు తీసుకొని డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేశారన్నారు. తాము డబ్బులు ఇవ్వనందునే ఇళ్లు ఇవ్వలేదని వాపోయారు. ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తాము నిరుపేదలమని డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు.

ఎన్నికల పోటీ రుసుం తగ్గించాలి



మాట్లాడుతున్న అరుకాల రమేశ్

సిరిసిల్లటౌన్: పద్మశాలీ సంఘం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రుసుంను వెంటనే తగ్గించాలని సంఘం ప్రతినిధి ఆరుకాల రమేశ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ధనవంతులే ఎన్నికల్లో పోటీ చేయాలన్న కుట్రతో పోటీ రుసుంను గణనీయంగా పెంచారని సంఘం పెద్దలను విమర్శించారు. వెంటనే రుసుం తగ్గించాలని లేకపోతే న్యాయ పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. సమావేశంలో తడుక భాను, గడ్డం కమలాకర్, శెట్టిపల్లి నరేందర్, వెంగల ఆంజనేయులు, కుసుమ శేఖర్, ఉరగుండ వేణు, వడ్లకొండ దశరథం తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక



కోల శాన్వి

ఇల్లంతకుంట: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన కోల శాన్వి హకీంపేటలోని రాష్ట్ర క్రీడాపాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం ఎంఈవో కార్యాలయంలో మాట్లాడారు. శాన్వి మండల, జిల్లా,రాష్ట్రస్థాయి, క్రీడల్లో ప్రతిభ కనబర్చి స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. శాన్విని ఎంఈవో, మండల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అభినందించారు.

హైలెవల్ వంతెన పనులు పూర్తిచేయాలి



బోయినపల్లి: మండలంలోని స్తంభంపల్లి హైలెవల్ వంతెన పనులు త్వరగా పూర్తిచేయాలని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఇటీవల బ్రిడ్జి పనులను సందర్శించారని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపినా మొదలు కాలేదన్నారు. ఈనెల 20వరకు పనులు మొదలు కాకుంటే 21నుంచి మండలకేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బీజేపీ నాయకులు బొంగాని అశోక్, సీపీఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్, నాయకులు అక్కెనపల్లి కరుణాకర్, మహంకాళి తిరుపతి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అల్వాల అజయ్, తదితరుల పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



వీర్నపల్లి: ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు అన్నారు. బుధవారం మండలంలో టీఎస్‌యూటీఎఫ్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. ప్రభుత్వం రెండేళ్లు గడిచినా నివేదిక వెలువరించకపోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాలన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి అంబటి రమేశ్, జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తీరనున్న లో వోల్టేజీ సమస్య

- చురుగ్గా గాలిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు
- కరెంట్ సమస్యకు చెక్
- హర్షం వ్యక్తంచేస్తున్న పలుగ్రామాల ప్రజలు, రైతులు



గాలిపెల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపల్లిలో నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తికావస్తుండటంతో ఇల్లంతకుంట సబ్‌స్టేషన్ పరిధిలో లోవోల్టేజీ సమస్య తీరనుంది. గాలిపెల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గాలిపల్లి అర్బన్, రూరల్, తాళ్లపల్లి, జవారిపేట, నర్సక్కపేట, పత్తికుంటపల్లి, గ్రామాల ప్రజలు, రైతులు ఎప్పుడెప్పుడు నూతన సబ్‌స్టేషన్ ప్రారంభమవుతుందా అని ఎదురుచూస్తున్నారు. సబ్‌స్టేషన్ ప్రారంభమైతే తమ గ్రామాల్లో లో వోల్టేజీ సమస్య తీరనుందని వినియోగదారులు తెలుపుతున్నారు. రెండేళ్ల క్రితం గాలిపల్లిలో సబ్‌స్టేషన్ మంజూరు కాగా ఏడాది నుంచి పనులు కొనసాగుతున్నాయి. ఇల్లంతకుంట 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో వంతడుపుల, పెద్దలింగాపూర్, గాలిపెల్లి, ఇల్లంతకుంట, చీర్లవంచ, గుండారం, ఫీడర్ల నుంచి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. గాలిపల్లిలోని సబ్‌స్టేషన్ ప్రారంభమయితే ఇల్లంతకుంట 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో లోడు తక్కువై లో వోల్టేజీ సమస్యకు చెక్ పడుతుందని సెస్ ఏఈ నగేశ్‌కుమార్ తెలిపారు. సెస్ పరిధిలోని పనులు దాదాపు పూర్తిచేశామని నగేశ్‌కుమార్ తెలిపారు. గాలిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తిచేసి త్వరలో ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను పలు గ్రామా ల ప్రజలు కోరుతున్నారు.

త్వరలోనే పూర్తి



గాలిపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశాం. సబ్‌స్టేషన్ కింద గాలిపెల్లి అర్బన్, రూరల్, జవారిపేట, నర్సక్కపేట, తాళ్లపల్లి, పత్తికుంటపల్లి, గ్రామాలుండగా నాణ్యమైన విద్యుత్ అందుతుంది.

–గూడెల్లి శ్రీనివాస్, ఎన్పీడీసీఎల్ కన్‌స్ట్రక్షన్ ఏఈ

కాంగ్రెస్‌పై ఆరోపణలు మానుకోవాలి



మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు బీసీలకు ప్రోత్సాహకంగా నిలుస్తూ వచ్చింది కాంగ్రెస్సే అంటూ ఆపార్టీ పార్లమెంట్ కోకన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్లు దోపిడీకి పాల్పడిన బీఆర్‌ఎస్ అధికారం లేదని కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని, అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. రాబోయే చట్టసభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్‌రెడ్డి అందించారని ఇది దేశానికే దిక్సూచిగా పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని బీఆర్‌ఎస్‌కు వేస్తే మాత్రం రాష్ట్రంలో మళ్లీ అరాచకాలు పెచ్చుమీరుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మరో సా రి ప్రజల చేతిలో పరాభవం తప్పదన్నారు. నాయకులు ఎల్లప్ప, కిషన్, అన్నల్‌దాస్ భానుప్రసాద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరినవారితో ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట: బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిప్పాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు దమ్మని లక్ష్మి, బొల్లవేని మంజుల, రమేశ్, జవారిపేట మాజీ సర్పంచ్ పల్లె శ్రీలత, రాజశేఖర్, మాజీ సర్పంచులు న్యాత పోచయ్య, అరకుటి విజయలక్ష్మి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గుడిసె ఐలయ్య, రమణరెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, పుష్పలత, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్థరహితం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉందని ఇసుక విషయంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని బీఆర్‌ఎస్ నాయకులు చీటీ లక్ష్మణ్‌రావు, అందే సుభాష్, బాల్‌రాజు నర్సాగౌడ్, నమిలికొండ శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హయాంలో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.1500 వందల నుంచి రూ. 1800 వందల వరకు ఉండేదని, ఇప్పుడు రూ. 3వేల నుంచి 4వేల వరకు ఇసుక ట్రిప్పు దొరుకుతుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు ఆకుల మురళీగౌడ్, ఎడ్ల సందీప్, తిరుపతినాయక్, రాజునాయక్, నర్సింహరెడ్డి, బాలాగౌడ్, హసన్, దేవరాజు, రాజం, సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలను రద్దు చేయొద్దు

ముస్తాబాద్: ముస్తాబాద్, పోతుగల్ గ్రామాల్లోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని బీజేపీ కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేశ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల క్రితం ముస్తాబాద్, పోతుగల్ గ్రామాల్లో అప్పటి ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక పాఠశాలలు మంజూరు చేసిందని అంబేద్కర్ సంఘం నాయకుడు జంగ రాజు అన్నారు. ఈ రెండు పాఠశాలల్లో విద్యార్థులు లేరనే సాకుతో బాలుర పాఠశాలల్లో విలీనం చేయడం సరికాదన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల బాలికలు చదువుకునే పాఠశాలలను కొనసాగించి, వారికి విద్య అందేలా చూడాలన్నారు. ఇప్పటికే బాలికల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేశారన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

రుద్రంగి: ఉపాధిహామీ పథకంలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై నాలుగో విడత సామాజిక తనిఖీ గ్రామసభను అధికారులు, సామాజిక తనిఖీ బృందం గ్రామ పంచాయితీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులు, నిధులు వివరాలు, కూలీలకు చెల్లించాల్సిన డబ్బులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నట్రాజ్, సామాజిక తనిఖీ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశం

వేములవాడ: రెండేళ్ల భవిష్యత్ ప్రణాళికలతో సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్‌కు సంబంధించిన ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు అన్నారు. వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాలుగో మహాసభ మహాదేవ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్, జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేములవాడ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుర్రం అశోక్, అధ్యక్షులుగా సరిపల్లి నరేశ్, ఉపాధ్యక్షులుగా గుడిసె మల్లేశం, వావిలాల రాధ, చింతల పాలెం లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దుబ్బ లచ్చయ్య, సహాయ కార్యదర్శిగా సావనపల్లి శీను, వావిలాల లక్ష్మి, పుప్పాల మమత, తోట శంకర్ రావు, కుమ్మరి రాము, చింతలతాడెం శీనుతోపాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీని సభ్యులు అభినందించారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు నిలిపివేయాలి

సిరిసిల్లటౌన్: ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి సవరించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మ్యాదారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి హరేందర్‌రెడ్డి కోరారు. ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ జాబితా అసంబద్ధంగా, అశాస్త్రీయంగా ఉందన్నారు. సాంకేతిక సమస్యలతో యూడైస్‌లో పూర్తిగా నమోదు కాకపోవడం, విద్యార్థులకు ఆధార్‌కార్డు లేకపోవడం, ప్రైవేట్‌స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులు టీసీలు సమర్పించకపోవడంతో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో కొన్ని ఉపాధ్యాయుల పోస్టులు మిగులుగా కనిపిస్తున్నాయన్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా సవరించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంచల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు శిరోమణి, శీలం రమేశ్, వెంకటరమణ కోరారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించండి

గంభీరావుపేట: పెండింగ్ వేతనాలు ఇప్పించాలని మండల ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం ఎంపీడీవో రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న మండలస్థాయి సమావేశాన్ని బహిష్కరించారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎర్రొల్ల శంకర్, దేవయ్య, అనిల్, రవి, విజయ్, రాజం తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల సముదాయానికి వేలం

గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆరు వ్యాపార దుకాణాలకు గురువారం వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి వినిల్‌రెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 25 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 1 నుంచి మార్చి 31, 2026వరకు దుకాణం కాలపరిమితి ఉంటుందన్నారు.

సంక్షిప్త వార్తలు

• పేదలకు అండగా ప్రభుత్వం

గంభీరావుపేట: ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. మండలంలోని శ్రీగాధలో ఐదుగురికి రూ.లక్ష72వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. నాయకులు బందెల రాజు, లక్ష్మణ్‌రావు, భగవంతరావు, గోపాల్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, స్వామి, కాశాగౌడ్, సిద్దాగౌడ్, నారాగౌడ్, వెంకట్‌గౌడ్, అంజాగౌడ్, మల్లేశం, కత్తుల పెద్ద బాబు, ప్రభాకర్, కిషన్, జలపతిరావు తదితరులున్నారు.

• వీర్నపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బీరయ్య

వీర్నపల్లి: వీర్నపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బీరయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎండీ అబ్దుల్ వాజిద్‌ను ముస్తాబాద్‌కు బదిలీ చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఎంపీడీవోను సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు.

• దోమల మందు పిచికారీ

బోయినపల్లి: మండలకేంద్రంలోని పలు వీధుల్లో బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది దోమల మందు పిచికారీ చేశారు. పాత సెస్ కార్యాలయం నుంచి జంగాల వీధి తదితర ప్రాంతాల్లోని మురుగు కాలువల్లో దోమల మందు చల్లారు.

వేములవాడరూరల్: వేములవాడ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బీసీ, ఎస్సీ గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లలో బుధవారం ప్రభుత్వ వైద్య సిబ్బంది సైఫర్ మెట్రిన్ అనే కీటక సంహారిని మందును హాస్టల్ గదుల్లో స్ప్రే చేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్, లింగం, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది ఉన్నారు.

• విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బోయినపల్లి: మండలంలోని బూర్గుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సంస్థ అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్, ఉపాధ్యక్షుడు ఎడపల్లి వంశీ, నాయకులు గణేశ్, అనిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

• రైతులు దరఖాస్తు చేసుకోవాలి

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులు క్రాప్‌లోన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్యాక్స్ చైర్మన్ గొడుగు తిరుపతి బుధవారం తెలిపారు. ప్యాక్స్‌కు రూ.50 లక్షల క్రాప్‌లోన్ కింద, దీర్ఘకాలిక రుణాలకోసం రూ.81 లక్షలు మంజూరయ్యాయన్నారు. గాలిపెల్లి సొసైటీలో క్రాప్‌లోన్ కోసం రూ.50 లక్షలు మంజూరైనట్లు చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ కార్యదర్శులు రవీందర్ రెడ్డి, నంది మల్లేశం పాల్గొన్నారు.

• అవార్డు గ్రహీతకు సన్మానం

గంభీరావుపేట: మండలంలోని నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్ సేంద్రియ పద్ధతిలో తైవాన్ జామ సాగు, ఇతర కూరగాయల సాగు చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. తెలుగు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు మహానంది పురస్కారం అందించారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం నాయకులు బుధవారం మల్లేశంను ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, వెంకటి యాదవ్, శ్రావణ్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలో నిర్మించిన కేజీ టు పీజీ విద్యా సంస్థల ప్రాంగణం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం నేమింగ్ బోర్డును కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్డుపై గంభీరావుపేటకు ముందు ఉండే ప్రభుత్వ చిహ్నం పూర్తిగా తొలగిపోయింది. అదేవిధంగా ఇనిస్టిట్యూషన్స్‌లో 'యు' అనే అక్షరం మిస్సయింది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
గంగరాం, ఎంఈవో సెల్ : 9949409108

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

హామీలను అమలు చేయాలి



కోనరావుపేట: బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ అన్నారు. మండలకేంద్రంలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో సమావేశం నిర్వహించగా హాజరైన మాట్లాడారు. మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఇప్పటికే 19 నెలలు గడిచినా అమలు చేయలేకపోవడం విచారకరమన్నారు. ఈనెల 27న జిల్లాలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గౌడ కార్మికులకు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర మా దిగ, జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ శోభారాణి, సుధాకర్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా ఎదగాలి



రైతులకు చెక్కులు అందజేస్తున్న కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేసేందుకు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందిస్తున్నట్లు, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నారాయణపూర్, రాచర్ల బొప్పాపూర్, హరిదాస్‌నగర్, ఎల్లారెడ్డిపేటకు చెందిన ఏడుగురు రైతులకు రూ. 38 లక్షల రుణాల చెక్కులను బుధవారం కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. వ్యవసాయానికి అనుబంధంగా డెయిరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ల పెంపకం, బోర్‌మోటార్ పైపులైన్, ట్రాక్టర్, వరికోత మిషన్లకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. వైస్‌చైర్మన్ సత్తయ్య, డైరెక్టర్లు నర్సయ్య, వెంకట నర్సింహారెడ్డి, రైతులు, సంఘం కార్యదర్శి కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.



బోనాలతో కోనరావుపేట పాఠశాల విద్యార్థులు



వేములవాడ : గౌడసంఘం ఆధ్వర్యంలో..



బోయినపల్లి: బోనాలతో విద్యార్థులు

ఘనంగా బోనాలు

వేములవాడ/కోనరావుపేట/బోయినపల్లి : వేములవాడ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం (సెటిలర్స్) ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, బైరగోని రమేశ్‌గౌడ్, సంఘం అధ్యక్షుడు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్‌గౌడ్, రవి చంద్రగౌడ్, కరుణాకర్, పులి రాజుగౌడ్, వెంకటేశ్వర్లు, అరుణాద్రి, బాలసాని తిరుపతిగౌడ్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలకేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో మెహందీ, బోనాల ఉత్సవాలను నిర్వహించారు. చిన్నారులు బోనాలు, పోతరాజు వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో ఎంఈవో మురళినాయక్, ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బోయినపల్లి మండలకేంద్రంలోని ప్రైమరీ స్కూల్‌తో పాటు ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్‌లో బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ పిట్టల జలజ, పీఎస్ హెడ్‌మాస్టర్ నాంపల్లి కనుకయ్య, ఆనంద్ విద్యానికేతన్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు విద్యార్థులు, పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

కోనరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎస్. రాజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజయ్య ఇదివరకు సికింద్రాబాద్‌లోని ఆర్‌ఎల్‌డీ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు. పదోన్నతి రావడంతో కోనరావుపేట కళాశాలకు బదిలీ చేశారు. కాగా ఇదివరకు పనిచేసిన ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, అధ్యాపకులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయలక్ష్మి



బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి

చందుర్తి: చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలన్నారు. కాగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అధ్యాపకబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

• చోరీకి విఫలయత్నం

వేములవాడరూరల్: మండలంలోని హన్మాజీపేట మద్యం దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి విఫలయత్నం చేశాడు. మద్యం దుకాణం తాళం పగుల గొట్టి చొరబడేందుకు ప్రయత్నించినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు నిర్వాహకులు తెలిపారు. పోలీసులు విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.